ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 17.02.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మానవాళి కేంద్రీకృత పురోగతి కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో భారత్ కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

2. సంతాలీ భాషలోని ఓల్ చికి లిపిని సంరక్షించడానికి కృషి చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

3. ఈ రోజు గుజరాత్ లో జరిగే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సహకార మంత్రుల ఉన్నత స్థాయి సమావేశం 'మంథన్ బైఠక్'కు కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షత వహిస్తారు.

4. బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు 23వ సంచికను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు హైదరాబాద్ లో ప్రారంభిస్తారు.

----------------------------

**REV. PM AI IMPACT EXPO**

2026 ఇండియా-AI ఇంపాక్ట్ సమ్మిట్ ఇతివృత్తం సర్వజన హితాయ, సర్వజన సుఖాయ అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంటే అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం అని పేర్కొన్నారు. ఇది మానవాళి కేంద్రీకృత పురోగతి కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో భారత్ కట్టుబడి ఉందని తెలుపుతుందని పేర్కొన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం నిన్న న్యూఢిల్లీలో ప్రారంభం కాగా అంతర్జాతీయంగా ఉన్న ప్రపంచ నాయకులు, పరిశ్రమ దిగ్గజాలు, ఆవిష్కర్తలు, విధాన నిర్ణేతలు, పరిశోధకులు

సాంకేతిక ఔత్సాహికులకు ఈ కార్యక్రమానికి మోదీ సామాజిక మాధ్యమం పోస్ట్‌ల, హృదయపూర్వక స్వాగతం పలికారు. దేశం సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతుందనడానికి ఈ సందర్భం రుజువు అని ఆయన ఉద్ఘాటించారు. ఈ శిఖరాగ్ర సమావేశం దేశ యువత సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద AI సమ్మిట్ నిన్న ప్రారంభమైంది.

నిన్న సాయంత్రం దేశ రాజధానిలోని భారత్ మండపంలో ఇండియా AI ఇంపాక్ట్ ఎక్స్‌పోను ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారు. ఎక్స్‌పోలోని వివిధ స్టాళ్లను కూడా మోదీ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్, ఎలక్ట్రానిక్స్ ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద కూడా పాల్గొన్నారు. భారత్ మండపంలో జరిగే ఇండియా AI ఇంపాక్ట్ సమ్మిట్‌తో పాటు ఇండియా AI ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026 శుక్రవారం వరకు కొనసాగుతుంది. గురువారం ప్రదానమంత్రి మోదీ ప్రారంభోపన్యాసం చేస్తారు.

**NSD**

**------------------------**

**REV VAISHNAW - AI IMPACT SUMMIT**

భారత్ లో వేగంగా విస్తరిస్తున్న సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ దేశంలోని శక్తివంతమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు నైపుణ్యం కలిగిన మానవ వనరులతో బలపడుతోందని కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న న్యూఢిల్లీలో జరిగిన AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో అన్నారు. ఈ సమ్మిట్ అధికారిక కార్యక్రమంపై జరిగిన సదస్సులో, వివిధ రంగాలలో కృత్రిమ మేధస్సు పరివర్తన ప్రభావాన్ని మంత్రి ప్రస్తావించారు. దేశంలోని దాదాపు 90 శాతం 5G తో అనుసంధానమైందని, పౌరులను స్థానికంగా డిజిటల్‌గా మారుస్తుందని ఆయన పేర్కొన్నారు.

**S/B- ASHWINI VAISHNAW**

కృత్రిమ మేధస్సు విస్తృత ప్రభావాలను నొక్కి చెబుతూ, వ్యవసాయం, వాతావరణ అంచనా, వాతావరణ ప్రభావం, కొత్త పదార్థాల ఆవిష్కరణ ఉత్పాదకత వంటి రంగాలలో కృత్రిమ మేధ (AI) అపారమైన అవకాశాలను అందిస్తుందని ఆయన అన్నారు. అయితే, AI తో భవిష్యత్లో

సాంకేతిక ప్రమాదాలు కూడా ఉంటాయని, AI సానుకూల ప్రతికూల ప్రభావాలు రెంటిని కలిగి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం AI తో కలిగే హానిని తగ్గిస్తూనే దాని ప్రయోజనాలను పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన పేర్కొన్నారు.

**NSD**

------------------------

**PM - FRENCH PREZ**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ముంబైలో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో సమావేశమవుతారు. ఈ సమావేశంలో, ఇరుదేశాల నేతలు భారత్-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యంలో సాధించిన పురోగతిని సమీక్షిస్తారు. ప్రాంతీయ అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై అభిప్రాయాలను పంచుకుంటారు. AI ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు భారత్ కు వచ్చిన మాక్రాన్ ఈరోజు నుండి మూడు రోజుల అధికారిక పర్యటనలో ఉంటారు. కాగా ఇది అధ్యక్షుడు మాక్రాన్ భారత్ కు నాల్గవ పర్యటన, ముంబైకి మొదటి పర్యటన.

**NSD**

------------------------

**REV. PREZ-Ol CHIKI**

సంతాలీ భాషలోని ఓల్ చికి లిపిని సంరక్షించడానికి ప్రోత్సహించడానికి కృషి చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఓల్ చికి లిపి శతాబ్ది ఉత్సవాలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ, సంతాలీ సమాజానికి ఓల్ చికి ఒక బలమైన పరిచయం అని అన్నారు.. ఓల్ చికి లిపి దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోందని రాష్ట్రపతి అన్నారు.

**S/B - PRESIDENT ON OL CHIKI**

జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, అస్సాం బీహార్‌లలో విస్తృతంగా మాట్లాడే దేశంలోని ప్రముఖ గిరిజన భాషలలో ఒకటైన సంతాలీ భాష అధికారిక లిపి ఓల్ చికి. ఓల్ చికి లిపి ఆవిర్భవించి 100 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర

ప్రభుత్వం స్మారక నాణెం  స్మారక తపాలా బిళ్ళను కూడా విడుదల చేసింది. 1925లో రఘునాథ్ ముర్ము సంతాలి భాష కోసం ఓల్ చికి లిపిని రూపొందించారు.

**NSD**

------------------------

**AMIT SHAH-COOPERATION MINISTERS**

దేశవ్యాప్తంగా రెండు లక్షల కొత్త సహకార సంఘాల స్థాపనతో సహా సహకార రంగంలో కీలక సంస్కరణలు  విస్తరణ ప్రణాళికలను సమీక్షించడానికి ఈరోజు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో అన్ని రాష్ట్రాలు  కేంద్రపాలిత ప్రాంతాల సహకార మంత్రుల ఉన్నత స్థాయి సమావేశం జరుగుతుంది. మహాత్మా మందిర్ కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోం,  సహకార మంత్రి అమిత్ షా 'మంథన్ బైఠక్'కు అధ్యక్షత వహిస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న సహకార మంత్రులు, అదనపు ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు వరిష్ఠ అధికారులు హాజరవుతారని భావిస్తున్నారు. అధికారుల ప్రకారం, సహకార మంత్రిత్వ శాఖ చేపట్టిన ప్రధాన కార్యక్రమాల పురోగతిని ఈ సమావేశం సమీక్ష చేస్తుంది.  ఈ రంగానికి సమన్వయంతో కూడిన మార్గ నిర్దేశనాన్ని సులభం చేస్తుంది. ఎగుమతులకు మద్దతు ఇవ్వడం, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం,  నాణ్యమైన విత్తనాల సరఫరాను క్రమబద్ధీకరించడం కోసం కొత్తగా సృష్టించిన మూడు జాతీయ స్థాయి సహకార సంస్థలలో రాష్ట్రాల భాగస్వామ్యాన్ని ఈ సమావేశం పరిశీలిస్తుంది.

**NSD**

------------------------

**BIO ASIA 2026 SUMMIT**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు 23వ ఎడిషన్ ను ఈ రోజు హైదరాబాద్ లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ హెచ్ఐసీసీలో ప్రారంభిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సు ఇతివృత్తం **'TechBio Unleashed - AI, Automation, and the Revolutionary Changes in Life Sciences.'** గా ఉంది. భారత్ టెక్ బయో ఆవిష్కరణలకు అంతర్జాతీయ చిరునామాగా త్వరితగతిన ఆవిర్భవిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ ఆరోగ్య సంరక్షణకు రూపకల్పన

చేయడంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంపై ఈ సదస్సు దృష్టి సారిస్తుంది. ముఖ్యమంత్రి ఈ సదస్సును ఉద్దేశించి ప్రసంగించే ముందుగా ప్రపంచ ప్రఖ్యాతి చెందిన జీవ విజ్ఞాన సంస్థలు రూపొందించిన అంతర్జాతీయ ప్రదర్శనను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం జీవ విజ్ఞాన రంగానికి చెందిన ప్రపంచ స్థాయి నిపుణులు, శాస్త్రవేత్తలు, పరిశ్రమ దిగ్గజాలు ఈ రంగంలో కీలకమైన పురోగతిని చర్చించడానికి వేదికకానుంది.

**NSD**

------------------------

**PREZ- ANDHRA VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు నుండి రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. తన పర్యటనలో రెండవ రోజు, రాష్ట్రపతి విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష (International Fleet Review) ను వీక్షిస్తారు.

**NSD**

------------------------

**RAJNATH SINGH- BEL**

జాతీయ భద్రత వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని నిర్ధారించడానికి కీలకమైన సాంకేతిక పరిజ్ఞానాలను స్వదేశీయంగా అభివృద్ధి పరచడం అవసరమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిన్న బెంగళూరులోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (DRDO) గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో శాస్త్రవేత్తలు అధికారులకు తెలిపారు. అభివృద్ధి చెందుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఏరో ఇంజిన్ టెక్నాలజీలో స్వావలంబన సాధించడం ప్రాముఖ్యత గురించి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు.

**NSD**

------------------------

**RAJNATH- FRENCH**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫ్రెంచ్ సాయుధ దళాల మంత్రి కేథరీన్ వౌట్రిన్ ఈరోజు జరిగే 6వ భారత-ఫ్రాన్స్ వార్షిక రక్షణ సంప్రదింపులకు సంయుక్తంగా అధ్యక్షత వహిస్తారు. రక్షణ సహకార ఒప్పందాన్ని మరో పదేళ్లపాటు పునరుద్ధరించడం హామర్ క్షిపణులను తయారు

చేయడానికి జాయింట్ వెంచర్ కోసం అవగాహన ఒప్పందంపై సంతకం చేయడంపై ఈ సమావేశం దృష్టి సారిస్తుందని రక్షణ మంత్రిత్వ శాఖ సామాజిక మాధ్యమం పోస్ట్‌లో తెలిపింది.

**NSD**

**------------------------**

**BANGLADESH-TARIQUE-RAHMAN**

బంగ్లాదేశ్‌లో ఈ రోజు జరిగే కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఇతర విదేశీ ప్రముఖులతో కలిసి హాజరు కానున్నారు. 13వ సార్వత్రిక ఎన్నికల్లో బిఎన్‌పి చీఫ్ తారిక్ రెహమాన్ నాయకత్వంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అఖండ విజయం సాధించింది. భారత్ బంగ్లాదేశ్ మధ్య ఉన్న లోతైన స్నేహానికి ప్రతిబింబంగా, ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలకు భారత్ నిబద్ధతను పునరుద్ఘాటించినట్లుగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పాల్గొనడాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ అభివర్ణించింది.

**NSD**

**------------------------**

**PM - FRENCH PREZ**

Prime Minister Narendra Modi will meet French President Emmanuel Macron in Mumbai today. During the meeting, the two leaders will review progress made in India-France Strategic Partnership and exchange views on issues of regional and global importance. Mr Macron will be on a three day official visit to India beginning today at the invitation of Prime Minister Narendra Modi to participate in the AI Impact Summit. This will be President Macron’s fourth visit to India and his first visit to Mumbai. Their discussions will focus on cementing the strategic partnership and further diversifying it into new and emerging areas. In the evening, the two leaders will inaugurate the India-France Year of Innovation 2026 and address a gathering of business leaders, start-ups, researchers, and other innovators from both countries.

**BANGLADESH-TARIQUE-RAHMAN**

Lok Sabha Speaker Om Birla, along with other foreign dignitaries, will attend the swearing-in ceremony of the new government in Bangladesh tomorrow, led by BNP Chief Tarique Rahman. The Bangladesh Nationalist

Party secured a landslide victory in the 13th general elections. The Ministry of External Affairs described Mr. Birla's participation as a reflection of the deep friendship between India and Bangladesh and a reaffirmation of India's commitment to shared democratic values.

**REV. PM AI IMPACT EXPO**

Prime Minister Narendra Modi today inaugurated the India AI Impact Expo at Bharat Mandapam in New Delhi. Mr Modi also visited different stalls at the Expo. Electronics and IT Minister Ashwini Vaishnaw and Minister of State for Electronics and IT Jitin Prasada were also present on the occasion. The India AI Impact Expo 2026 is being held till 20th February, alongside the India AI Impact Summit at Bharat Mandapam. The Expo will serve as a national demonstration of AI in action, where policy meets practice, innovation meets scale, and technology meets the everyday citizen. The India AI Impact Summit 2026 commenced today marking the first time that a global convening of this scale on artificial intelligence is being organised in the Global South. On 19 February, Prime Minister Modi will deliver the inaugural address, setting the tone for global cooperation and India's vision for inclusive and responsible AI.  Artificial Intelligence AI is a key enabler of India's development journey, strengthening governance and transforming public service delivery in alignment with the vision of Viksit Bharat@2047.

**REV. PREZ-Ol CHIKI**

President Drouapdi Murmu today said that efforts should be made to preserve and promote the Ol Chiki script of Santhali language. Addressing the centenary celebrations of Ol Chiki script in New Delhi, President Murmu said that Ol Chiki is a powerful introduction to the Santhali community. She said that It also serves as a means of establishing unity within the Santhali community. The President said that the Ol Chiki script is expanding not only in the country but also worldwide. She praised the central government's decision to conduct the UPSC exam in Ol Chiki script. President Murmu said that like other Indian languages, the Sahitya Akademi is also awarding Santhali writers. She said that this honor is very important for the Santhali language.

**BYTE- Drouapdi Murmu**

Government also released a commemorative coin and commemorative postage stamp to mark 100 years of the Ol Chiki script. Ol Chiki script was developed in 1925 by Pandit Raghunath Murmu specifically for the Santhali language, which was later included in the Constitution of India's Eighth Schedule in 2003. The script consists of 30 letters designed to accurately represent Santhali phonetics. The Ol Chiki is the official script of the Santhali language, one of India's prominent tribal languages spoken widely across Jharkhand, Odisha, West Bengal, Assam, and Bihar.

**RAJNATH SINGH- BEL**

Defence Minister Rajnath Singh today inaugurated Missile Integration facility at Bharat Electronics Limited (BEL) in Bengaluru. On the occasion, Mr Singh also flagged off Akash 3rd and 4th Regiment Combat systems and unveiled the Mountain Fire Control Radar. Addressing the event, Mr Singh commended BEL for its leadership in cutting-edge technologies such as electronic warfare systems, avionics, naval platforms, electro-optics, and tank electronics. He further noted that indigenously developed air defence and anti-drone systems were utilised to neutralise threats during Operation Sindoor. Mr Singh said that the systems developed in airspace defence, and counter-drone operations have demonstrated that India's indigenous solutions can meet global standards. The Defence Minister also remotely inaugurated the Centre of Excellence for Artificial Intelligence in Pune, and launched the BEL's AI Policy. During the event, Mr Singh was briefed on advanced indigenous defence technologies, including AI-based solutions developed by Indian start-ups. He encouraged the Research and Development community at BEL to collaborate with start-ups, industry, and academia for agile product development using the latest technologies in AI and autonomous systems.

**RAJNATH- FRENCH**

Minister Rajnath Singh and the French Minister of the Armed Forces and Veterans, Ms. Catherine Vautrin, will jointly chair the 6th India-France Annual Defence Dialogue tomorrow. In a social media post, the Ministry of Defence said that the meeting will focus on renewing the defence cooperation agreement for another ten years and signing a Memorandum of understanding for a joint venture to manufacture HAMMER missiles.

**REV VAISHNAW - AI IMPACT SUMMIT**

Union Electronics and Information Technology Minister Ashwini Vaishnaw today said India's rapidly expanding creator economy is being powered by the country's strong digital infrastructure and skilled population. In a conversation during the session on the official satellite event of the AI Impact Summit 2026 in New Delhi, the Minister highlighted the transformative impact of artificial intelligence across sectors.Mr Vaishnaw asserted that India's creator economy is rapidly growing and adapting to new technologies and new ways of working. He noted that nearly 90 per cent of the country is covered by 5G, making citizens digitally native. He added that the government is focusing on re-skilling, up-skilling and creating a new talent pipeline to prepare the workforce for emerging technologies.

**S/B- ASHWINI VAISHNAW**

Emphasising the broader implications of artificial intelligence, he said AI presents tremendous opportunities in areas such as agriculture, weather forecasting, climate action, new materials discovery and productivity. However, he cautioned that technology also carries potential risks and AI will have both positive and negative impacts. He mentioned that the government aims to maximise the benefits of AI while containing the harms. Mr Vaishnaw further said that the India AI Impact Summit aims to understand AI's real impact on human society and expressed hope that the deliberations during the event would yield meaningful outcomes. The Minister said through the summit,India intends to play a leading role in shaping a balanced and responsible AI future. The Minister stressed that misinformation, disinformation and deepfakes, they are attacking the foundation of the society and the trust between the institutions. He urged everyone to take the responsibility for making sure that the new technology is strengthening the trust.

**AMIT SHAH-COOPERATION MINISTERS**

A high-level meeting of Cooperation Ministers from all states and union territories will be convened in Gujarat's Gandhinagar on Tuesday to review key reforms and expansion plans in the cooperative sector, including the proposed establishment of two lakh new cooperative societies nationwide, officials said today. The 'Manthan Baithak' will be chaired by the Union Home and Cooperation Minister Amit Shah at the Mahatma Mandir convention centre. Cooperation Ministers from across the country are

expected to attend, along with senior officials such as Additional Chief Secretaries, Principal Secretaries and Secretaries. According to officials, the meeting will assess the progress of major initiatives undertaken by the Ministry of Cooperation and facilitate discussions on a coordinated roadmap for the sector. The meeting will consider the participation of states in three newly created national-level cooperative institutions which are intended to support exports, promote organic farming, and streamline the supply of quality seeds.

**PREZ- ANDHRA VISIT**
President Droupadi Murmu will be on a two day visit to Andhra Pradesh from tomorrow. On the second day of her visit, the President will witness the International Fleet Review at Visakhapatnam.

**SHUKLA::ANJALI MP-I 17.02.2026**
**BIO ASIA 2026 SUMMIT**
Telangana Chief Minister A. Revanth Reddy will inaugurate the 23rd edition of BioAsia 2026 international summit today. The two-day global conference will be held at the Hyderabad International Convention Centre (HICC). This year’s summit is themed 'TechBio Unleashed - AI, Automation, and the Revolutionary Changes in Life Sciences.' As India rapidly emerges as a global hub for TechBio innovations, the event will focus on leveraging advanced technology to shape the future of healthcare. The Chief Minister will officially open the international exhibition, featuring world-renowned life sciences organizations, before delivering the keynote address to inaugurate the summit. The event will bring together global experts, scientists, and industry leaders to discuss critical advancements in the field. Industries Minister Duddilla Sridhar Babu will participate alongside prominent international speakers, including Professor Bruce L. Levine from the University of Pennsylvania School of Medicine and Dr. Howard Y. Chang, Chief Scientific Officer at Amgen. Delegates from around the world will engage in discussions covering crucial topics such as next-generation biologics, AI-driven R&D, digital transformation, and the future of pharma and biotech, under the overarching theme of 'Telangana Rising 2047 - World-Class Life Sciences Ecosystem.'

**SRINIVASA/HYDERABAD/MAIL/0610**